మంచినీటి సరఫరా మోటర్ మరమ్మతులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మేజర్ పంచాయతీలో మంచినీటి సరఫరాకు ఉపయోగించే మోటార్ పాడవతవటంతో కొన్ని వీధుల్లో నీరు సరఫరా ఆగిపోయింది. దీంతో స్పందించిన సర్పంచ్ కళింగపట్నం లక్ష్మీ అప్పారావు, కొత్త మోటార్‌ను తీసుకుని, సంబంధించిన ఇంజనీరింగ్ సిబ్బందిని పిలిపించి కొత్త మోటారును ఏర్పాటు చేయించారు. కొత్తగా ఏర్పాటు చేసిన మోటారుతో ట్యాన్కు నుంచి కొళాయిలకు సరఫరా అవుతుందని సర్పంచ్ తెలిపారు.

ఆదిత్యుని దర్శించుకున్న బీసీ కార్పొరేషన్ జీఎం

విశాలాంధ్ర-అరసవల్లి: ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీసూర్యనారాయణ స్వామి వారిని శనివారం ఉదయం రాష్ట్ర బిసి కార్పొరేషన్ జనరల్ మేనేజర్ జి.భీమా శంకర్ రావు సతీసమేతంగా దేవాలయంనకు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి శ్రీస్వామి వారి జ్ఞాపికను ఆలయ జూనియర్ అసిస్టెంట్ బి ఎస్ చక్రవర్తి, అందజేశారని ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ తెలిపారు.

కుక్కల దాడిలో జింక మృతి

విశాలాంధ్ర-కవిటి:మండలంలోని గొండ్యాల పుట్టుగ గ్రామంలో శుక్రవారం రాత్రి కుక్కల దాడిలో జింక మృతి చెందినట్లు అటవీ శాఖ అధికారి రాఘవయ్య తెలిపారు. అటవీ శాఖ అధికారి రాఘవయ్య తెలిపిన వివరాలు ప్రకారం శుక్రవారం రాత్రి జింక పై కక్కలు దాడి చేశాయని గ్రామస్తులు సమాచారం అందజేయడంతో ఘటనా స్థలానికి అటవీశాఖ అధికారులు చేరుకునేసరికి జింక మృతి చెంది వుందని తెలిపారు. దీంతో పై అధికారులకు సమాచారం అందజేసి జింకకు పశు వైద్య సిబ్బంది పురుషోత్తం పోస్ట్ మార్టం నిర్వహిస్తున్నట్లు అటవీ శాఖ అధికారి రాఘవయ్య, సిబ్బంది రవి తెలిపారు.

చిన్నారి అరవ్ బిశాయికి పలువురు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని మాణిక్యపురం గ్రామంకు చెందిన చిన్నారి అరవ్ బిశాయి అరుదైన వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని పలువురు తెలుసుకొని 17వేల670 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు శనివారం ఇద్దివానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది 6వేల 670 రూపాయలు అలాగే మాణిక్యపురం గ్రామస్తులు, అన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో అరవ్ కుటుంబ సభ్యులకు 11 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మొత్తం 17వేల670 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నవరం హెల్పింగ్ హాండ్స్ సభ్యులు లలిత, రాజేష్, నరసింహ, దినేష్, ప్రవీణ్, ప్రశాంత్ యువత పాల్గొన్నారు.

సర్కారు కక్ష సాధింపు విడవకుంటే ఉద్యమం ఉదృతం తప్పదు

- మండల టిడిపి అధ్యక్షులు 'చిగిలిపల్లి'

విశాలాంధ్ర-పొందూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై పెరుగుతున్న ప్రజాభిమానం చూసి ఓర్వలేక జగన్ రెడ్డి కక్ష సాధింపుగా అక్రమ అరెస్టును నిరసిస్తూ మండల టిడిపి అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహనరావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ప్లే కార్డులు పట్టుకొని ప్రభుత్వ నిరంకుస చర్యలకు వ్యతిరేకంగా దుష్పరి పాలనకు ఇంటింటా ప్రజల ముందు ఉంచారు. చంద్రబాబునాయుడు ఆరోగ్యం ప్రభుత్వానదే బాధ్యత వహించాలని బాబు ఆరోగ్యానికి భంగం వాటిల్లకుండా స్పెషల్ ట్రీట్మెంట్ అందించాలని డిమాండ్ చేశారు. జగన్ నరరూప రాక్షస పాలనకు గూడి కట్టాలని ప్రభుత్వ తీరుపై ప్రజల ముందుకు పోయి ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నెంబర్ 2 ఎంపీటీసీ అనకాపల్లి వాణి, కాళ్ళకురి శాంతరాం, పొందూరు పట్టణ పార్టీ అధ్యక్షులు చిన్న రంగ, పలువురు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి

విశాలాంధ్ర-గార: ప్రజల కొరకు, ప్రజల చేత నిర్మితమైన ప్రభుత్వాలు ప్రజామోదయోగ్యమైన సంస్కరణలు తీసుకురావాలి కానీ ప్రజలపై పెనుభారాలు మోపే విధానాలు విరమించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి అన్నారు. శనివారం నగరంలోని చిత్తరంజన్ వీధిలో హమాలీలకు విద్యుత్ సంస్కరణలపట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుడుకి సర్దుబాటు పేరుతో ప్రతినెల విద్యుత్ బిల్లులలో అదనపు భారాల మోపి ప్రభుత్వాలు షాక్ కొట్టిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర సిపిఐ పిలుపులో భాగంగా పెరిగిన విద్యుత్ చార్జీల పట్ల క్షేత్రస్థాయిలో ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ వ్యతిరేక విధానాల పట్ల వ్యతిరేకించాలని కోరుతున్నట్లు వెల్లడించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాకంటక పాలనను సాగిస్తున్నాయని ఆరోపించారు. ప్రపంచంలో కరెంటు చార్జీలు తగ్గాయని, గతంలో సోలార్ విద్యుత్ యూనిట్ రూ. 12లు ఉండగా, ఇప్పుడు ఉత్పత్తి ఖర్చు తగ్గి రూ.2కు రేటు పడిపోయిందని, ఆమేరకు నిజంగా కరెంటు చార్జీలు తగ్గించాలన్నారు. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలే కారణమని, విద్యుత్ రంగాన్ని అదానీ తదితర బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు ప్రభుత్వాలు చూస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 30 సంవత్సరాల పాటు వ్యవసాయానికి అందించే విద్యుత్ మొత్తం తయారు చేసే ఒప్పందం అదానీ చేసుకున్నారని, విదేశాల బొగ్గు సరఫరా చేసేది, బొగ్గు రవాణా చేసే ఓడరేవులు అదానీవేనని తెలిపారు. ఇప్పుడు తాజాగా విద్యుత్ స్మార్ట్ మీటర్లు తయారు చేసే కంపెనీ అదానీ ప్రారంభించారని, ఇలా విద్యుత్ రంగం మొత్తం అదానీ, కార్పొరేట్ల గుప్పెట్లోకి వెళ్ళిపోతుందన్నారు. ప్రభుత్వాలు వారికి దోచిపెడుతున్నాయి కనుకే, ప్రజల జేబులు ఖాళీ అవుతున్నాయన్నారు. 200 యూనిట్లు లోపు విద్యుత్ వాడే వారందరికీ ఉచిత విద్యుత్ ఇస్తానని మాట చెప్పి జగన్ మోసం చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్తు క్రమంగా నీరుగారుస్తున్నారని, చిరు వ్యాపారులకు విపరీతంగా రేట్లు పెంచారని, మున్సిపాలిటీలు వాడే కరెంటు బిల్లులు పరోక్షంగా జనం నెత్తినే పడతాయన్నారు. మళ్లీ ఇప్పుడు ప్రతి ఇంటికి, షాపుకు స్మార్ట్ మీటర్లు పెట్టబోతున్నారని, ఈ మీటర్ వస్తే చిన్న బల్బులు సైతం రీడింగ్ లోకి వస్తాయన్నారు. ముందు డబ్బు చెల్లించి కరెంటు వినియోగించుకునేలా సెల్ఫోన్ మాదిరిగా ప్రీపెయిడ్ పద్ధతి కూడా వస్తుందని, ఏ గంట ఎంత కరెంటు వాడుతున్నామో లెక్క తెలుస్తుందన్నారు. భవిష్యత్తులో డిమాండ్ను బట్టి గంట, గంటకు ఒక్కొక్క రేటు నిర్ణయించే ప్రమాదం ఉందన్నారు. రాత్రిపూట ఎక్కువ రేటు ఉండే ప్రమాదం పొంచి ఉందని, అందుకే ఈ స్మార్ట్ మీటర్లు మన కొంపముంచుతాయన్నారు. అందుకే దీనిని ఆదిలోనే తిప్పికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి డోల శంకరరావు, ఏఐటీయూసీ గౌరవ సలహాదారు చిక్కాల గోవిందరావు, రైతు సంఘం నాయకులు గుడ్ల రామకృష్ణ, హమాలీలు నక్క ప్రసాదరావు, బొట్టు తాతారావు, కర్రీ రాజారావు, ఈది వెంకటరావు, ఈది గంగాధరరావు, బూర్లి శ్రీరాములు బూర్లి సూర్యారావు తదితరులు ఉన్నారు.

నిరుపేదలకు అండగా 'డాడీ హెల్పింగ్ ఫౌండేషన్'

- మరింత సేవాభావంతో ముందుకు సాగాలి
- డీపీఆర్ఓ బాల మాన్‌సింగ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : ఇదే కదా మానవత్వం అంటే, మరింత సేవాభావంతో ముందుకు సాగాలని జిల్లా పౌర సంబంధాల అధికారి బాల మాన్ సింగ్ అన్నారు. శనివారం స్థానిక శాంతినగర్ కాలనీలో డాడీ హెల్పింగ్ ఫౌండేషన్ అధ్యక్షులు గుజ్జల సూర్యనారాయణ (ప్రభాస్ సూర్య) సుమారు 20 నిరుపేద కుటుంబాలకు మేమున్నాము మీకు అండగా అని వారిలో మనో ధైర్యం నింపుతూ ఒకొక్క కుటుంబానికి 10 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు డిపిఆర్ఓ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ బాల మాన్ సింగ్ మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలనే భావన యువతలో అధికమవుతోంది. కొంతమంది ఇప్పటికే వివిధ సంఘాలు స్థాపించి తమ సమీపంలో ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం అందిస్తున్నారన్నారు. అటువంటి ఆదర్శలతో డేడీ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలు వివరిస్తూ వారి సేవలు పలువురు ఆదర్శంగా తీసుకోని పలువురికి అండగా నిలవాలన్నారు. అలాగే డేడీ ఫౌండేషన్ మరిన్ని మెరుగైన సేవలు అందించేలా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథులుగా పాల్గొన్న శ్రీకాకుళం జిల్లా ఆకాశవాణి సీనియర్ రిపోర్టర్, శ్రీకాకుళం జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడు శాసపు జోగినాయుడు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంఖ్యాన వేణుగోపాల రావు లు మాట్లాడుతూ డాడీ హెల్పింగ్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను ప్రతి నిత్యం సామాజిక మీడియా ద్వారా వార్త పత్రికల ద్వారా చూస్తున్నానని, సేవలు ఇలాగే, కొనసాగాలని ఆకాంశిస్తూ డాడీ హెల్పింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రభాస్ సూర్య నారాయణకు ప్రభుత్వ సహకారాన్ని అందించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభాస్ సూర్య ను అతిథులు అంతా ముక్తకంఠంతో అభినందించారు. ఈకార్యక్రమంలో పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

చేనేతలో నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం

- ఇన్వెస్ట్ ఇండియా టీం కమిటీ ప్రతినిధి ఆరాధన
- పొందూరులో కేంద్ర బృందం పర్యటన

విశాలాంధ్ర-పొందూరు : చేనేతలో నూతన ఆవిష్కరణలను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చేనేత జౌళిశాఖ ఒక జిల్లా ఒక ఉత్పత్తి కేంద్ర పరిశీలు ఇన్వెస్ట్ ఇండియా టీం కమిటీ ప్రతినిధి ఆరాధన అన్నారు. పొందూరు మండలం చేనేత సొసైటీని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నియమించిన వన్ డిస్ట్రిక్ వన్ ప్రొడక్ట్ (ఓడీఓపీ) ప్రతినిధులు బృందం పరిశీలించింది. ఓడిఓపీలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందించే ప్రోత్సాహానికి, అవార్డుకు జిల్లాలోని పొందూరు ఎ.ఎఫ్.కె.కె సంఘం, సాయి బాబా చేనేత సొసైటీలలో తయారవుతున్న చీరలను, బట్ట తయారీ ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా పొందూరు చేనేత సహకార సంఘం ద్వారా తయారు చేస్తున్న ఉత్పత్తులు, నాణ్యత, చేనేత, అనుబంధ కార్యకలాపాల ద్వారా ఉపాధి పొందుతున్న కార్మికులు తదితర వివరాలను కమిటీ బృందం అడిగి తెలుసుకుంది. క్షేత్రస్థాయిలో నేత తయారీని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ ప్రతినిధి ఆరాధన మాట్లాడారు. చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో వస్త్రాల తయారీలో సహజవనరులను వినియో గించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక జిల్లా ఒక ఉత్పత్తి కార్యక్రమం ద్వారా దేశ వ్యాప్తంగా బ్రాండ్ ఇమేజ్ తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, చేనేత జౌళి శాఖ జేడి కన్నబాబు, సహాయ సంచాలకులు ధర్మారావు, డెవలప్మెంట్ ఆఫీసర్ శేఖర్, శ్రీను, ఎ.డి.ఓ రమేష్, రమణ, చేనేత, జౌళి శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో కాంగ్రెస్ పూర్వవైభవానికి కృషి చేస్తాం

పీసీసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ అంబటి కృష్ణ

విశాలాంధ్ర-అరసవల్లి: జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవానికి కషి చేస్తామని, జిల్లాకు రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పించడం అభినందనీయమని పీసీసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ అంబటి కృష్ణ అన్నారు. నగరంలోని ఇందిరావిజ్ఞాన్ భవన్‌లో శనివారం అంబటి కృష్ణ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిందని, 16 సంవత్సరాలు మినహా కాంగ్రెస్ పాలన సాగింద న్నారు. కాంగ్రెస్ హయాంలో దేశంతో పాటు రాష్ట్రంలోనూ అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. కానీ ప్రస్తుతం బీజేపీ పాలనలో దేశం, వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన జూడో యాత్రలో కర్ణాటకలో ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా వచ్చాయన్నారు. అదే ఉత్సాహంలో ఐదు రాష్ట్రాల ఎన్నికల్లోనూ విజయం సాధించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేక హెూదా, 2014 రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఇప్పటికే రాహుల్ గాంధీ హామీనిచ్చారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల పట్ల ప్రజలను చైతన్యం చేయడంలో తామంతా నిమగ్నమయ్యామని తెలిపారు. జిల్లాకు చెందిన పైడి నాగభూషణ్, అంబటి కృష్ణ, సనపల అన్నాజీరావులకు మూడు జనరల్ సెక్రటరీ పదవులు, పీసీసీ ఉపాధ్యక్షులుగా బొడ్డేపల్లి సత్యవతి, డీసీసీ అధ్యక్షులుగా పేడాడ పరమేశ్వరరావులకు పదవులు కల్పించడం కృతజ్ఞతలు తెలిపారు. ఈయనతో పాటు గోవింద మల్లిబాబు, గార మండల నాయకులు అంబటి దాలినాయుడులు పాల్గొన్నారు.

జిల్లా చేనేత ఉత్పత్తులకు అంతర్జాతీయ ఖ్యాతి లభించేలా కృషి : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఒక జిల్లా-ఒక ఉత్పత్తి అవార్డులి (ఓ డి ఓ పి) కి జాతీయ స్థాయిలో శ్రీకాకుళం జిల్లా ప్రాథమిక దశలో ఎంపికైందని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ వెల్లడించారు. జాతీయ అవార్డు నామినేషన్ పరిశీలనలో భాగంగా ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర బృందం సభ్యురాలు ఆరాధన శర్మ శ్రీకాకుళం జిల్లాకు శనివారం చేరుకున్నారు. తొలుత శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న కేంద్ర బృందం సభ్యులకు పుష్ప గుచ్ఛాలతో కలెక్టర్ అభినందనలు తెలిపారు. కేంద్ర బృందం కోఆర్డినేటర్ ఆరాధన శర్మ కలెక్టర్ తో మాట్లాడారు. జిల్లాలో చేనేత ఉత్పత్తులు, ఎగుమతులపై కేంద్ర బృందం సభ్యులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. చేనేత ఉత్పత్తుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జిల్లా కలెక్టర్ వివరించారు. "ఒక జిల్లా-ఒక ఉత్పత్తి అవార్డు" లను నవంబర్ నెలాఖరులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించనుందని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. జాతీయస్థాయి అవార్డు కొరకు దేశవ్యాప్తంగా 540 జిల్లాల నుంచి కూడా నామినేషన్లు కేంద్రానికి వచ్చాయనన్నారు. ప్రాథమిక పరిశీలనలో దేశవ్యాప్తంగా కేవలం 64 జిల్లాలే ఎంపికయ్యా యన్నారు. అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 14 జిల్లాలు ఎంపికైనట్లు కేంద్రం నుంచి సమాచారం వచ్చిందన్నారు. ప్రాథమిక పరిశీలనకు శ్రీకాకుళం జిల్లా ఎంపిక కావడం సంతోషదాయక మన్నారు. అవార్డు నామినేషన్ క్షేత్రస్థాయి పరిశీలన కొరకు కేంద్ర బృందం జిల్లాకు వచ్చిందన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన తదుపరి ఒక జిల్లా-ఒక ఉత్పత్తి జాతీయ అవార్డును కేంద్ర ప్రభుత్వం నవంబర్ నెల ఆఖరిలో ప్రకటిస్తుందన్నారు. కార్యక్రమంలో పొందూరు ఖాదీ ఉత్పత్తుల పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివ రించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, రాష్ట్ర ప్రభుత్వం నేతన్నలకు అందిస్తున్న పింఛన్, వై.ఎస్.ఆర్ నేతన్న నేస్తమ్, ముడి సరుకులు, ముద్ర పథకం తదితర పథకాలు రాయితీలు వివరించారు. వస్త్ర తయారీలో తీసుకుంటున్న నాణ్యతా ప్రమాణాలు, తయారిలో నూతన విధానాలు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పొందూరు ఖాదీ ఉత్పత్తులపై ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రతి నెలా మొదటి సోమవారం జిల్లాలో నిర్వహిస్తున్న స్పందన వినతుల స్వీకరణ కార్యక్రమానికి అందరూ అధికారులు విధిగా నేత వస్త్రాలు ధరించడం జరుగుతుందన్నారు. పొందూరు ఖాదీ ఉత్పత్తులపై శంకర రావు వివరించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, జిల్లా చేనేత, జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నబాబు, సహాయ సంచాలకులు ధర్మారావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఉమా మహేశ్వర రావు, డెవలప్మెంట్ ఆఫీసర్ శేఖర్, శ్రీను, ఎ.డి.ఓ రమేష్, రమణ, జిల్లాలో పలు మండలాల నుండి నేత కార్మికులు, జిల్లా చేనేత, జౌళి శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పొందూరు ఖాదీ కోటను ఓడీఓపీ కేంద్ర కమిటీ సభ్యులు పరిశీలన

దేశంలో 60 ప్రాడక్టులలో ఖాదీ ఒకటిగా ఎంపిక

విశాలాంధ్ర-పొందూరు: ప్రపంచ దేశాలలో పేరు ప్రఖ్యాతులు పొందిన పొందూరు ఖాదీ కోటలో ఏఎఫ్ కేకే ఖాది ఉత్పత్తులను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఒన్ డిస్ట్రిక్ట్, ఒన్ ప్రొడక్ట్ పథకంలో భాగంగా ప్రపంచ ప్రఖ్యాత పొందూరు ఖాదీని కేంద్ర ప్రభుత్వం ప్రాథమికంగా ఎంపిక చేసింది. దీనిలో భాగంగా ఐఏఎస్ ఆరాధన ఆధ్వర్యంలోని వన్ డ్రిస్టిక్ట్ - వన్ ప్రొడక్ట్ కేంద్ర కమిటీ, ఇన్వర్ట్ ఇండియా టీమ్ సభ్యులు శనివారం మండల కేంద్రంలోని ఆంధ్రా ఫైన్ సన్నఖాదీ కార్మిక సంఘం (ఏ ఎఫ్ కే కె సంఘం)ను పరిశీలించారు. దేశంలో వన్ డిస్ట్రిక్ట్ - వన్ ప్రొడక్ట్ అవార్డుకు మొత్తం 505 ఉత్పత్తులను పరిశీలించగా ప్రాథమిక ఎంపికకు దేశంలో 60 ఉత్పత్తులు ఎంపికయ్యాయని కమిటీ ప్రధాన సభ్యురాలు ఆరాధాన తెలిపారు. దేశంలో ప్రాథమికంగా ఎంపికైన 60 ఉత్పత్తులలో రాష్ట్రంనుంచి 14 ఉత్పత్తులు ఎంపిక కాగా అం దులో పొందూరు ఒకటి కావడం విశేషం. వేశంలో ఖ్యాతిగాంచిన ఉత్పత్తులను ప్రోత్సహించి వాటిని మరింత అభివృద్ధి పరచడమే ఈ పథకం, అవార్డు లక్ష్యమని ఆరాధన తెలిపారు. ఇటీవల పొందూరు ఖాదీకి కేంద్ర రాష్ట్రాలు అత్యంత ప్రాధాన్యతనకు ఇవ్వడం, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బాలాజి లాఠకర్ పొందూరు ఖాదీని ప్రశంసించడంతో పొందూరు ఖాదీ ఈఅవార్డుకు తప్పకుండా ఎంపిక వుతుందని తాము భావిస్తున్నామని శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్ నవీన్ చెప్పారు. ఖాదీ ఎంపిక జిల్లాకే గౌరవమని జేసీ అన్నారు. ఈ పథకం క్రింద అవార్డుకు ఎంపికైతే సంస్థ గణనీయంగా అభివృద్ధి చెందడంతో పాటు వడుకు, నేత కార్మికుల స్థితిగతులు మారనున్నాయని ట్రైనీ కలెక్టర్, కమిటీ సభ్యులు రాఘవేంద్ర మీనా అన్నారు. అంతకు ముందు ఏఎక్కే సంఘంలోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి కమిటీ సభ్యులు అంజలి ఘటించారు. తరువాత ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఖాదీ వడుకు ప్రక్రియను, నేత ప్రక్రియను పరిశీలించిన కమిటీ ప్రధాన సభ్యురాలు ఆరాధన ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అబ్బురపడ్డారు. ప్రక్రియ వివరాలను సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కామేశ్వరప్రసాద్, దండా వెంకట రమణలు. సభ్యులకు వివరించారు. తరువాత జరిగిన సమావేశంలో నేత, వడుకు కార్మికులు తమ సమస్యలను వివరించారు. తమకు ప్రోత్సాహాన్ని, ఆర్థికసహకారాన్ని అందిస్తే ఈ రంగాన్ని మరింత

ముందుకు తీసుకువెళతామని కార్మికులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని ఆహ్వానం మేరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రత్యేక అతిథిగా వెళ్ళిన వడుకు కార్మికురాలు జల్లేపల్లి కాంతమ్మను కమిటీ సభ్యులు దుశ్శాలువతో సన్మానించారు. అనంతరం పొందూరులోని సాయిబాబా చేనేత సహకార సంఘాన్ని కమిటీ సభ్యులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళ్ళశాఖ జేడీ కె. కన్నబాబు, ఏడీ బి. ధనుంజయరావు బాదీ, తహసీల్దార్ వైవీ ప్రసాద్, వడుకు కార్మికులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ట్ పంటల నమోదుకు గడువు పెంచాలి

విశాలాంధ్ర-పలాస: ఈ క్రాప్ట్ పంటల నమోదుకు అక్టోబరు వరకు గడువు పెంచాలని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమాక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ సూదికొండ కాలనీలో ఉన్న న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో నాయకుల ఐఎఫ్టియు జిల్లా కన్వీనరు జుత్తు వీరాస్వామి ఐఎపియు నాయకులు షన్ముఖరావుతో కలిసి పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాదవ్ మాట్లాడుతూ ఈ ఏడాది తక్కువ వర్షపాతం నమోదైందని, కరువు చాయలు తాండవిస్తున్నాయని, పంటలు ఎండిపోతున్నాయని, అష్టకష్టాలు పడి రైతులు పెట్టుబడి పెట్టారని అన్నారు. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ తక్షణమే అందివ్వాలని, కనుక ఈ క్రాప్ట్ పంటలు నమోదుకు గడువు పెంచి వాలంటీర్ల ద్వారా అగ్రికల్చరల్ ఆఫీసర్లు ప్రతి రైతుకు ఖచ్చితంగా ఈ క్రాప్ట్ చేయాలని అన్నారు. అందుకు రైతులకు అవగాహన కల్పించాలని, ఆధార్ లింకు లేని వాళ్లకు కూడా వారికి లింక్ అయ్యే విధంగా చర్యలు తీసుకొని పంటలు నష్టానికి సంబంధించి నమోదు కార్యక్రమం చేపట్టాలని, జీడి మామిడి రైతుల పరిస్థితి కూడా వర్షాలు తగ్గినప్పుడు పంట దిగుబడి తక్కువగా ఉంటుందని, మెట్టు రైతులు కూడా ఈ క్రాప్ట్ నమోదు చేయించాలని, పశువుల దాన కూడా ప్రభుత్వం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

ఉత్తమ మహిళా రైతుగా వరలక్ష్మికి 'రైతు నేస్తం' పురస్కారం

విశాలాంధ్ర-శ్రీకాకుళం : జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా రామన్నపేట గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు వరలక్ష్మికి విజయవాడలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు చేతులమీదగా ఉత్తమ మహిళా రైతుగా రైతు నేస్తం పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి రేవతి మాట్లాడుతూ ఈ పురస్కారం రావడం మాకు చాలా ఆనందంగా ఉందని, మా సిబ్బంది ప్రకృతి వ్యవసాయంలో కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రకృతి వ్యవసాయ విభాగం తరఫున అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఈ పురస్కార గ్రహీత అయిన వరలక్ష్మి రామన్నపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సహజ వనరుల కేంద్రం ని బాగా నడుపుతున్నారు. దీనివలన ప్రకృతి వ్యవసాయం మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు వద్ద చేరువ చేయడానికి ఆ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. ఈ

పేదవాడు ఉన్నత స్థాయిలో ఉండాలి

- ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయం... - ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : రాష్ట్ర వ్యాప్తంగా అణగారిన వర్గాల ప్రజానీకం ముఖాల్లో చిరునవ్వులు చూడటమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయమని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శనివారం సరుబుజ్జిలి మండలం రొట్టవలస మరియు అవతారబాద్ గ్రామలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి పేదవాడికి తప్పనిసరిగా పెన్షన్ వచ్చేలా పనిచేస్తున్నమన్నరు. గత ప్రభుత్వం హయాంలో ప్రతి నెల ఒకటో తేదీన మీ ఇంటికి వచ్చి మీకు పెన్షన్ ఇచ్చే రోజులు ఉన్నాయా...? అని ప్రజలను స్పీకర్ తమ్మినేని ప్రశ్నించారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెన్షన్‌ను పెంచుకుంటూ పోతున్నారన్నరు. గత ప్రభుత్వంలో ఒక పింఛన్ కావాలన్నా ఒక రేషన్ కార్డు రావాలన్న లంచం ఇస్తే గాని పని జరిగేది కాదని అలాంటిది వై యస్ ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎటువంటి అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు, పించన్లు, రేషన్ కార్డు వంటివి పార్టీలకతీతంగా అందజేస్తున్నారన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా సంక్షేమ కార్యక్రమలు ఆపకుండా యధావిధిగా కొనసాగించారన్నారు. అలాగే రైతు పండించే ధాన్యన్ని ప్రభుత్వమె స్వయంగా రైతులు దగ్గర కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వం వచ్చిన కాలం నుంచి ఇప్పటి వరకు ఎటువంటి అవినీతి లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేవిదంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అయన తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిది కెవిజి సత్యనారాయణ, జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కోవిలాపు చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు బద్దిన రామారావు, వైస్ ఎంపీపీలు లావేటి అనిల్ కుమార్, శివానంద బాబు, స్థానిక సర్పంచ్ ప్రతినిది జిల్లా బి సి సెల్ డైరెక్టర్ మూడండ్ల రమణ, స్థానిక నాయకులు వైస్ సర్పంచ్ హరీష్ తదితర వైయస్సార్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు సచివాలయం సిబ్బంది మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాగ్రహంలో వైసీపీ కొట్టుకుపోతుంది

- బాబు మేలుకోరి హనుమాన్ చాలీసా
- టిడిపి జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: తెలుగుదేశం పార్టీకి పెరుగుతున్న జనాదరణలో వైసిపి కొట్టుకుపోతోందని జిల్లా టిడిపి అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. శనివారం 16వ వార్డు డాబాల వారి వీధిలో జీడి ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటికి చంద్రబాబు నాయుడు కు జరిగిన అన్యాయాన్ని ప్రచారం చేసారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని అందుకు ప్రజల నుండి తీవ్ర ఆగ్రహజ్వాలలో బయటపడటంతో వైసిపి అక్కసు వెలగెక్కిందని తెలిపారు. ప్రజాగ్రహానికి విలవిలలాడిన జగన్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని అందుకు తీవ్ర మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని తెలిపారు తెలిపారు. చంద్రబాబు ఆరోగ్యం మెరుగుపడి త్వరగా బెయిల్ రావాలని కోరుతూ వార్డు మహిళలు హనుమాన్ చాలీసా ను చదివారు. ఈ చాలీసా ద్వారా దుష్టుల మనసును మాచర్ల హనుమాన్ వారికి శక్తిని అందించాలని కోరారు. మహిళలు బీసీలు ఎస్సీ ఎస్టీలు అణగారిన వర్గాలు అందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలియజేస్తుండడంతో వైసీపీ వెన్నులో వణుకు పుట్టిందని రవికుమార్ తెలిపారు. ప్రతి గడపలో వైసీపీ ఆగడాలను వివరిస్తూ చంద్రబాబుకు జరిగిన అన్యాయాన్ని తెలియ చేస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలుగుదేశం పార్టీని గెలిపించే విధంగా శ్రేణులందరూ సమాయత్తం అవుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసిపి కనుమరుగ వుతుందని ఇప్పటికే వర్గ విభేదాలతో కొట్టుమిట్టాడుతున్న వైసీపీకి ప్రజాదరణ తగ్గిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని గీత, గుడ్ల రాజ్యలక్ష్మి, బోయిన సునీత, శిల్లా గురునాధరావు, ఇంజరాపు విశ్వనాథం, ఈశ్వరరావు, ఐఆర్ఎస్ ప్రసాద్, తంగి గురయ్యా, కూన అప్పలనాయుడు, బగాది భాస్కరరావు, రాడా విజయ్ కుమార్, తెలుగుదేశం పార్టీ అభిమానులు సంస్థ గత నిర్మాణశ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

పొలం వద్దనే ప్రకృతి సేద్యం ఎరువులు తయారీ



విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మండలం జరజాం గ్రామం లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది క్షేత్ర స్థాయిలో రైతులతో ప్రకృతి సేద్య పద్ధతులను చేయిస్తున్నారు. ఈ నందర్భంగా సిబ్బంది శ్రీదేవి, ధనుంజయ్ మాట్లాడుతూ ఘన జీవామృతంని రైతులు తయారుచేసుకున్నారని అలాగే అందులో ట్రైకోడర్మావిరిడీ కలుపుకొని తయారుచేసుకోవడం జరిగిందని తెలిపారు. దీనిని పంటలో వేసుకోవడం వలన నేల నుండి వచ్చే పలు రకాల వైరస్ తెగుళ్ల నివారణ అవుతాయని అన్నారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వలన భూమి సారవంతంగా మారుతుందని అన్నారు.

'బాబుతో నేను' కార్యక్రమం

విశాలాంధ్ర-జలుమూరు : మండలం, జలుమూరు గ్రామ పంచాయతీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునికోటి దమోదరరావు, ఆధర్వంలో బాబుతో నేను కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునికోటి దమోధరారవు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు వైసీపీ ప్రభుత్వం అక్రమమంగా అరెస్టు చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈయనతోపాటు గ్రామం యువకులు తదితరులు ఉన్నారు.

వచ్చే ఎన్నికలు అధికార వైసీపీకి, ప్రతిపక్ష టీడీపీకి చావో... రేవో

- రాజకీయ విశ్లేషకులు అంచనా....

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : వచ్చే ఎన్నికలు అధికార వైసీపీకి ప్రతిపక్ష టీడీపీకి చావో రేవో లాంటివి అని రాజకీయ విశ్లేషకలు అంటున్నారు. ఏ పార్టీ ఓడినా ఇబ్బందులు అలా ఇలా ఉండవు. సాధారణంగా రాజకీయాలలో ఉన్న వారికి గెలుపోటములు సహజం. కానీ ఇపుడు ఏపీలో జరుగుతున్న రాజకీయాలు చూస్తే ఏకంగా ఓటమి కాదు ఎలిమినేషన్ రౌండే అన్నట్లుగా తీసుకువచ్చారు. ఒక పార్టీ గెలిచి అధికారంలో ఉంటే మరో పార్టీ ప్రతిపక్షంలో ఉంటూ నిర్మాణాత్మకమైన సలహా సూచనలు ఇస్తూ ఉండాలి. ఆ మీదట జనం మెచ్చి విపక్షం పార్టీని గద్దెనెక్కించవచ్చు. ఇదీ ప్రజాస్వామ్య సహజ సూత్రం. అయితే చాలా కాలంగా మారుతూ వస్తున్న రాజకీయం బట్టి చూస్తే అధికారంలో ఉన్న పార్టీలు తమకు ఉన్న బలాన్ని చూపించి విపక్షాన్ని లేకుండా చేయాలని గట్టిగా యత్నిస్తున్నాయి. దీంతో పాటుగా డీ మోరలైజ్ చేసి ఏకంగా పార్టీని అన్నది ఎలిమినేట్ చేయాలని కూడా పథక రచన చేస్తున్నాయి. దీని వల్ల ప్రజాస్వామ్యంలో ప్రజలకు చాయిస్ తగ్గిపోతోంది. అలాగే ఒకే పార్టీ శాశ్వతంగా అధికారంలో ఉండాలనుకోవడం మాత్రం ఎపుడూ ప్రజాస్వామ్య హితం కాదు. ఆనాడు ఉమ్మడి ఏపీకి సీఎంగా ఉన్నప్పుడు చంద్రబాబు విజన్ ట్వంటీ ట్వంటీ అంటూ 2020 దాకా అధికారంలో ఉండాలని భావించేవారు. ఇక 2014లో మళ్లీ అధికారంలోకి వచ్చిన బాబు 2050 విజన్ అంటూ శాశ్వతంగా టీడీపీ పవర్‌లో ఉండాలని ఆశించే ప్రకటనలు చేశారని అంటున్నారు. జగన్ సీఎం కాక ముందే తనకు ఒక్క చాన్స్ ఇస్తే చాలు ముప్పయ్యేళ్ళు అధికారంలో ఉంటాను అని తనకు తానే చెప్పేసుకున్నారు. జనాలు ఎటూ ఒక్క చాన్స్ ఇచ్చారు. దీంతో ఆయన వచ్చే ఎన్నికల్లో కూడా గెలిచి తన 30ఏళ్ళ పవర్ కల సాకారం చేసుకోవాలని చూస్తున్నారు. దీంతో 2019లో గెలిచిన దగ్గర నుంచి జగన్ తన మార్క్ పాలిటిక్స్‌ని స్టార్ట్ చేశారు. ఎక్కడికక్కడ టీడీపీని వీక్ చేయడం వంటి వ్యూహాలను అమలు చేశారు. దీంతో పాటు టీడీపీ నాయకుల మీద ఉక్కు పాదమే మోపారని ఆ పార్టీ వారు అంటున్నారు. ఇంతకు ఇంత వడ్డీ రేపు మేము అధికారంలోకి వస్తే చెల్లిస్తామని టీడీపీ కూడా చెబుతున్నారు. దీంతో రేపటి ఎన్నికల్లో కనుక వైసీపీ ఓడిపోతే ఖచ్చితంగా ఇబ్బందులు ఎదురవుతాయనే అంటున్నారు. వైసీపీ

గెలుపునకు దగ్గరగా వచ్చి ఓడినా పార్టీకి ఉన్న ఎమ్మెల్యేలను 2014లో చేసినట్లుగా టీడీపీ లాగేసుకుని పూర్తిగా నిర్వీర్యం చేసేలా చూస్తుందని అంటున్నారు. దీంతో వచ్చే ఎన్నికలు గెలవడం అన్నది వైసీపీకి అత్యవసరంగా మారుతోంది. ఇక టీడీపీ విషయం అలాంటిదే అనుకోవాలి. టీడీపీ వచ్చే ఎన్నికల్లో వరసగా రెండవసారి ఓడితే మాత్రం ఆ పార్టీని ఈసారి ఎలాంటి మొహమాటాలకు తావు లేకుండా ఎమ్మెల్యేలను మొత్తం లాగేసుకోవడం వంటి చర్యలకు వైసీపీ దిగినా ఆశ్చర్యం లేదు అంటున్నారు. ఈసారి వైసీపీ ఓడితే ఏపీలో తమకు ఎదురు ఉండదని టీడీపీ భావిస్తూంటే టీడీపీని మళ్లీ ఓడిస్తేనే ఏపీలో విపక్షమే లేకుండా చేయవచ్చు అని వైసీపీ ఆలోచిస్తోంది అంటున్నారు. మొత్తానికి ఈ రెండు పార్టీలకు చావో రేవో అన్నట్లుగా 2024 ఎన్నికలు మారాయి. అయితే 2024లో వైసీపీ అధికారంలోకి వస్తే జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు అదే పరిస్థితియని చెప్పకతప్పదు. టీడీపీ అధికారం వస్తే తన రాజకీయాన్ని ఆయన హ్యాపీగా చేసుకోవచ్చు అంటున్నారు.

పంట పొలాలకు సాగునీరు ఇవ్వండి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలంలో గల 39 గంగరాం వంశధార కాలువ పరిధిలోగల 17ఆర్ వంశధార పిల్లకాలువ నర్సాపురం మీదుగా గంగరాం వరకు పంట పొలాలకు సాగునీరు అందించే ఈ పిల్లకాలువ నాలుగేళ్ళుగా ఎలాంటి మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో పూడిక, పిచ్చిమొక్కలతో నిండి ఈ యేడాది పంట పొలాలకు పూర్తిగా సాగునీరు అందక వరి పంటలు ఎండిపోతున్నాయని ఆయా గ్రామాల రైతులు ఇరఘట్టపు శివరాం, చింతాడ ప్రభాకర్, మూల జోగులు, బుస్కల రామక్రిష్ణలు వాపోతున్నారు. వేలాది రూపాయిలు ఖర్చు చేసి మరి వరి సాగుకు పెట్టుబడులు పెట్టామని ప్రస్తుతం వరి సాగుకు ఎన్నువచ్చే దశలో ఉండటంతో పంట కాలవుల ద్వారా సాగునీరు అందక, వర్షాలు పడక వరి సాగు ఎండిపోయే పరిస్థితి ఉందని వారు అవేదన వ్యక్తం చేశారు. ఈ కాలువ మరమ్మత్తులు చేయకపోవడంతో సాగునీరు రావటంలేదని మరమ్మత్తులు చేసి వరి సాగుకు సాగునీరు అందివ్వాలని వంశధార అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పలితం శూన్యమని రైతులు అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రజాప్రతినిధులు, ఉన్నాతాధికారులు స్పందించి వెంటనే ఈ కాలువలో పూడిక తీసి సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు.

డాక్టర్ పేడాడ నియామకం పట్ల హర్షం

విశాలాంధ్ర- పలాస: జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు నియామకం పట్ల పలాస నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ తిర్రి శాంతారావు, శ్యామ సుందరరావులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా తిర్రి శాంతారావు మాట్లాడుతూ జిల్లాలో ఉద్యమ నేతగా పేరొందిన పరమేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పార్టీ నిర్మాణానికి అందరిని కలుపుకుంటూ పూర్వవైభవం తెచ్చేందుకు తమ సహాయ సహకారాలు ఆయనకు అందజేస్తామన్నారు.

జాతీయ సెమినార్ వాయిదా : సీఐటీయు నాయకులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: అక్టోబర్ 15, 16 తేదీలలో శ్రీకాకుళంలో జరగవలసిన జాతీయ సెమినార్ వాయిదా పడిందని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ కె.నాగమణి తెలిపారు. జాతీయ సెమినార్ వాయిదా పడిన విషయం పై శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐటియు జాతీయ నాయకులు కామ్రేడ్ పర్సా సత్యన్నారాయణ శతజయంతి ఉత్సవాలు సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో నిర్వహించే ఈ జాతీయ సెమినర్‌కు సిఐటియు జాతీయ అధ్యక్షులు డా. కె.హేమలత, రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎ.వి. నాగేశ్వరరావు, సి.హెచ్.నర్సింగరావులతో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకులు అనివార్య కారణాల వలన హాజరు కాలేకపోతున్నందున సెమినార్ వాయిదా వేయడం జరుగుతుందని తెలియజేశారు. జాతీయ నాయకుల తేదీలను బట్టి మరల సెమినార్ ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలియజేస్తామని వారు తెలిపారు. ఈ నేపధ్యంలో సిఐటియు ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో రెండు రోజులు పాటు జాతీయ సెమినార్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ సెమినార్ జయప్రదానికి ఉద్యోగులు, కార్మికులు, సంస్థలు, శ్రేయోభిలాషులు తోడ్పడాలని కోరారు.

వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట పట్టణంలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. పట్టణంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాలకు చెందినవారు పెద్దసంఖ్యలో హాజరై రకరకాల పరీక్షలు జరిపించుకున్నారు. శ్రీకాకుళం మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందంచే నిర్వ హించబడిన ఈ మెగా వైద్య శిబిరంలో రోగులకు అవసరమైన బిపి, షుగర్, ఈసీజీ పరీక్షలు జరిపించి వారితోపాటు ఇతర సాధారణ రోగు లకు మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రజాసేవ చేయాలన్న సంకల్పంతోనే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్య శిబిరాలతో పాటు ఇంకా మరెన్నో కార్యక్రమాలు త్వరలో చేపట్టబోతున్నట్లు పేర్కొన్నారు. వైద్యుల సూచనల మేరకు రోగులు మందులు వాడుకోవాలని సూచించారు. ఆహ్వానాన్ని మన్నించి సహకారం అందించిన మెడికవర్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిని శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, రోటరీక్లబ్ సెక్రటరీ పి.వి. కృష్ణారావు, ట్రెజరర్ రవికుమార్, రోటరాక్ట్ వైస్ ప్రెసిడెంట్ కర్రి మిన్నారావు, రోటరీక్లబ్ సభ్యులు, అలాగే సుమారు 300 మంది రోగులు పాల్గొన్నారు.

మిల్లెట్ల సాగుపై రైతులు ఆసక్తి

విశాలాంధ్ర-సోంపేట/కవిటి : కవిటి మండలం గోవిందపుట్టుగ సమీపంలో బంజు లోకనాథం అనే అభ్యుదయ రైతు మిల్లెట్లలో ఒకటైన సజ్జల సాగుపై ఆసక్తి చూపారు. సుమారు నాలుగైదు నెలల క్రితం తన కొబ్బరితోటలో వేసిన సజ్జలు ప్రస్తుతం కోత దశకు చేరుకున్నాయి. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల అనుకున్న స్థాయిలో దిగుబడి రానప్పటికి ఒక మోస్తరుగా దిగుబడి రావడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు రెండు ఎకరాల తోటలో సజ్జలను (గంటెలు) చల్లినట్లు తెలిపారు. ప్రస్తుతం కోత ప్రక్రియ జరుగుతుందని అన్నారు. ఉద్దానం ప్రాంతంలో దశాబ్దాల క్రితం ఇటువంటి పంటలను వేసేవారు. పరిస్థితుల దృష్ట్యా సజ్జలు, కర్రపెండలం, వంగ, ఆనపకాయలు, మొదలైనవన్ని ఇంచుమించుగా ఉద్దానంలో సాగు పరిస్థితులు కనుమరుగయ్యాయి. అయితే లోకనాథం మాత్రం వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధతో ఎటువంటి రసాయన ఎరువులు లేకుండా కేవలం పశువుల గెత్తం ద్వారా వ్యవసాయం చేస్తున్నారు. సజ్జలు ఆరోగ్యాన్ని పెంపొందించడంలో శారీరక బలాన్ని పెంపొందించడంలో ఎంతగానో దోహదపడతాయి. ఈ ప్రాంతంలో విత్తనాలు కూడా లభించనప్పటికీ ఆన్‌లైన్ ద్వారా విత్తనాలు తెప్పించి సజ్జల సాగు చేసినట్లు తెలిపారు.

అల్లిలో బాబుతో మేము సైతం

అక్రమ అరెస్ట్‌పై ప్రజలకు వివరించిన మాజీ ఎమ్మెల్యే కలమట

విశాలాంధ్ర-కొత్తూరు : తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు ను సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసింది.అంటూ పార్టీ చేపట్టిన బాబుతో మేము సైతం నిరసన కార్యక్రమాన్ని శనివారం మండలం అల్లి గిరిజన పంచాయితీ గ్రామాల్లో పాతపట్నం ఇంచర్జి.మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి అధ్వర్యంలో నిర్వహించారు.

మున్సిపాలిటీలో స్వచ్ఛత కరువు...?

విశాలాంధ్ర-పలాస : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛత సేవా కార్యక్రమాలు విరివిగా చేయాలని అధి కారులను ఆదేశించారు. అధికారులు సైతం తూతూ మంత్రంగా చీపుర్లు, తట్ట బుట్టలు పట్టుకొని ఫోటోలకే పరిమితి కావడంతో రోడ్డు పక్కన చెత్త చెదారం కుప్పలు తెప్పలుగా పడివున్నాయి. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని రహదారులకు సమీపంలో చెత్తా చెదారం పేరుకు పోవడంతో ప్రయాణికుల, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చినబడాం పాత జాతీయ రహదారి పక్కనే చెత్తా చెదారం పేరుకు పోవడంతో అటు వైపు వెళ్ళుతున్న ప్రయాణికులు, వాహన చోదకులు, స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే పలాస సీతమ్మ తల్లి అమ్మవారి ఆలయం నుంచి జాతీయ రహదారి కంబిరిగాం జంక్షన్ వైపు వెళ్తుండగా గెడ్డ ఆనుకొని రోడ్డు పక్కన కోళ్ళు వ్యర్ధాలు, చెత్తా చెదారం వేయడంతో అటువైపుగా వెళ్ళుతున్న సమయంలో దుర్వాసన వస్తుందని ప్రయాణికులు వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్తా చెదారం ఆరుబయట పారేయ కూడదని మున్సిపల్ అధికారులు చెబుతున్న కోళ్ళు వ్యాపారులు ఇష్టానుసారంగా కోళ్ళు వ్యర్ధాలను రోడ్డు పక్కన పారవేయడం వల్లే దుర్వాసన వస్తుందని ప్రయాణికులు చెబుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చొరవ చూపి రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించాలని ప్రయాణికులు వాహన చోదకులు కోరుతున్నారు. ఈ విషయం పై మున్సిపల్ కమిషనర్ టీ నాగేంద్ర కుమార్ ను వివరణ కోరగా ఆయా ప్రాంతాల్లో చెత్తా చెదారం పేరుకు పోయిన విషయం నా దృష్టికి రాలేదని, మున్సిపల్ కార్మికులు, సిబ్బందితో చెత్తా చెదారాన్ని తొలగిస్తామని చెప్పారు. కోళ్ళు వ్యాపారులతో సమావేశం నిర్వహించి కోళ్ళు వ్యర్ధాలను ఆరుబయట పారేయకుండా చర్యలు చేపడుతున్నారు.

గొర్రెల కాపర్లకు సబ్సిడీ రుణాలు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : గొర్రెలు, మేకల కాపర్లు నూతన సహకార సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని, ఆ సంఘాల సభ్యులకు సబ్సిడీ రుణాలను అందజేస్తామని గొర్రెల కాపర్ల సహకార సంఘం జిల్లా అధ్యక్షులు రాపాక చిన్నారావు యాదవ్ అన్నారు. శనివారం పలాస మండలం గొల్లమాకన్నపల్లి గ్రామంలో నివాసముంటున్న చిన్నారావు వజ్రపుకొత్తూరు మండలం అనంతగిరి పంచాయతీకి చెందిన సుమారు 20 యాదవ్ కుటుంబాలకు చెందిన గొర్రెల కాపర్లు ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కమిటీతో పాటు రాష్ట్ర పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమీక్షించారని, గొర్రెల కాపర్లుకు ప్రత్యేకమైన కిట్లు, సబ్సిడీ రుణాలు, కొత్త సంఘాల ఏర్పాట్లు , ప్రకృతి వైపరీత్యాలకు మృతి చెందిన జీవాలకు పశుబీమా, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు సన్నహాలు చేస్తున్నామని అన్నారు. వీటి అన్నింటికి అర్హత పొందాలంటే ముందుగా ఆయా పంచాయతీల్లో సహకార సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మాకన్నపల్లి ఎంపిటిసి ధనరాజ్, అనంతగిరికి చెందిన గొర్రెల కాపర్లు బి.తేజేశ్వరరావు, జి.సింహాద్రి, బి.శ్రీనివాసరావు, టి.గోపాల్, జె.మోహనరావు, జె.చిన్నయ్య, ఆర్.షన్ముఖరావు, పిట్ట దుర్గాప్రసాద్, జి.వెంకయ్య, ఆదయ్య, బి.ధర్మారావు, బి.కర్రెయ్య, క్రిష్ణారావు, ఆర్.సంతోష్, బి.వల్లయ్యలు పాల్గొన్నారు.

మామిడిపల్లిలో గడపగడపకు

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం మామిడిపల్లి గ్రామంలో శనివారం గడప గడపకు కార్యక్రమాన్ని వైకాపా ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, డాక్టర్ నిమ్మన దాసు, దేవదాసు రెడ్డి, స్థానిక సర్పంచ్ పాతిన శేషగిరి, తదితరులు పాల్గొన్నారు. ప్రజలతో మమేకమై ప్రభుత్వ సంక్షేమ పథకాలు గూర్చి వివరించారు. ఎటువంటి అవినీతికి తావు లేకుండా అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు.

సారవకోటలో బాబుతో నేను కార్యక్రమం

విశాలాంధ్ర -సారవకోట/జలుమూరు: మండలం కేలవలస గ్రామంలో శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ యువనాయకులు శిమ్మ రామక్రిష్ణ, శిమ్మ బాలక్రిష్ణ ల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బాబుతో నేను కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సారవకోట మండల తెలుగుదేశం పార్టీ రథసారథి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ కమిటీ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ పాల్గొని ప్రజలకు చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి వివరించి ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, సారవకోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పట్ట ఉమామహేశ్వరావు, నక్క తవిటినాయుడు, పొదిలాపు వేణు, పిళ్ళా నందకిషోర్, దువ్వారి జయరాం, అప్పలనాయుడు, సూరపు రమేష్, సూరపు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కోరుతూ నేడే ప్రత్యేకపూజలు

హాజరుకానున్న ఎంపి, రవికుమార్

విశాలాంధ్ర-పొందూరు : వైసీపీ ప్రభుత్వం కక్షసాధింపులో భాగంగా అక్రమ అరెస్టు చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విడుదల కోరుతూ ఆదివారం మండలం కృష్ణా పురంలోని ఆనందాశ్రమంలో ప్రత్యేకపూజలు నిర్వ హిస్తున్నట్లు మండల టీడీపీ అధ్యక్షులు సీహెచ్ రామ్మోహన్ తెలిపారు. ఈ పూజలకు శ్రీకాకుళం ఎంపీ కింజరావు రామ్మోహన్ నాయుడు, టీడీపీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ హాజరవు తారని చెప్పారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ఆశ్రమంలోని ఉమారుద్ర స్పటికలింగ ఆలయంలోను శివునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, ఆశ్రమంలో హెూమాలు నిర్వహించడం జరుగుతుందని నాయకులు, కార్యకర్తలు అభిమా నులు హాజరుకావాలని రామ్మోహన్ కోరారు.

జగన్‌ను నమ్మే పరిస్థితిలో జనం లేరు

బాబుతో నేను కార్యక్రమంలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సమస్యలను గాలికి వదిలివేసి ప్రతిపక్ష నాయకులపై కక్ష్య సాధింపుతో కేసులు పెడుతూ రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలివేశారని, కావున రాష్ట్ర ప్రజలు జగన్‌ను నమ్మే స్థితిలో లేరని మాజీ ఎంపీపీలు తర్ర రామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావులు అన్నారు. శనివారం మండలంలోగల కొత్తపల్లి పంచాయతీలో మండల టీడీపీ నాయకులంతా కలిసి బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించి జైల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బందులు గురిచేయడం చాలా బాధాకరమైన చర్య అని వారు మండి పడ్డారు. చంద్రబాబు నాయుడు అనారోగ్యంగా దెబ్బతీసేందుకే జగన్‌మోహన్‌రెడ్డి కుట్ర చేస్తున్నారన్నారు. దీర్ఘకాలిక చర్మ సమస్య వలన వేడినీళ్ళు అందించాలని ప్రభుత్వాన్ని అడిగినా పట్టించుకోరా అని మండిపడ్డారు. 40 ఏళ్ళ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబును ఇలా ఇబ్బందులకు గురిచేయడం చాలా బాధాకరమన్నారు. ఈ సందర్భంగా పంచాయతీలో అన్ని వీధుల్లో తిరుగుతూ చంద్రబాబుపై పెట్టిక అక్రమ కేసులను ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో టెక్కలి మండల పార్టీ అధ్యక్షుడు బగాది శేషు, మెండ దమయంతి, మామిడి రాము, మట్ట పురుశోత్తం, టీడీపీ మండల నాయకులు గొండు లక్ష్మణరావు, కర్రి అప్పారావు, దేవాది సింహాద్రి, వాన లక్ష్మి, హనుమంతు అప్పలరాజు, కోరాడ గోవిందరావు, శిమ్మ సింహాచలం, సుబ్రమణ్యం (సుబ్బు), చల్ల భగవాన్, శిమ్మ నారాయణరావు, హనుమంతు అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వం కుట్రలు ప్రజలు గమనిస్తున్నారు

టీడీపీ నగర అధ్యక్షులు మాదారపు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : తెలుగుజాతి కోసం, రాష్ట్రభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు పోరాడుతున్నారని ఆయనకు నష్టం జరిగితే యావత్తు తెలుగుజాతి, రాష్ట్రం తీవ్రంగా నష్టపోతోందని, వైసీపీ కుట్రలు ప్రజలు గమనిస్తున్నారని, అయితే తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడు కి ఏమి కాదని కష్టాలు కన్నీళ్లు కొంత కాలమే అని చంద్రన్న రాకతో మళ్ళీ తెలుగు వారికి, రాష్ట్రానికి అంతా మేలే జరుగుతుందని టీడీపీ నగర అ ధ్యక్షులు మాదారపు వెంకటేష్ పేర్కొన్నారు. శ్రీకాకుళం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి గుండ లక్ష్మీదేవి ఆదేశాల మేరకు శనివారం బాబుతో నేను అంటూ నగరంలోని పలు షాపులకు వెళ్లి టీడీపీ శ్రేణులతో కలిసిన కరపత్రాలు పంచుతూ 92612 92612 నెంబర్ కు చంద్రబాబు నాయుడు కి సంఘీభావంగా మిస్ కాల్ ఇవ్వాలని నగర ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ని, వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి ఆయన ఆరోగ్యం విషయం లో కూడా అరాచకంగా ప్రవర్తించడం అమానుషమన్నారు. ప్రజాదీవెనల తో చంద్రబాబు నిష్కలంకంగా నిర్మల హృదయంతో కడిగిన ఆణిముత్యంలా బయటకి వస్తారని వెంకటేష్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ను ఎన్నో రకాలుగా ఎంతో మంది ఇబ్బంది పెట్టారని, పార్టీ లేకుండా చేయాలని చూశారని తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రానికి ప్రజలకు సంక్షేమం, సంతోషం అని అవి లేకుండా చూడాలని, చంద్రబాబు మళ్ళీ ముఖ్య మంత్రి గా లేకుండా చేయాలని కుట్రలు కుతంత్రాలతో చంద్రబాబు అక్రమ అరెస్ట్ చేయడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా తెలుగుదేశం పార్టీ కు దేవుళ్ళు దీవెనలు, న్యాయస్థానలు పై నమ్మకం విశ్వాసం ఉందని అన్ని వర్గాల ప్రజా ఆశీస్సులతో మళ్ళీ ఆయన సంపూర్ణ ఆరోగ్యం తో ప్రజా హృదయ విజేత అయ్యి మళ్ళీ ముఖ్య మంత్రి కావడం తథ్యం, రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందడం ఖాయం అని వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ అధికారప్రతినిధి ముద్దాడ కృష్ణ మూర్తి నాయుడు, రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి సింతు సుధాకర్, డివిజన్ ఇంచార్జి లు కవ్వాడి సుశీల, కొమర కమల, గండేపల్లి దుర్గా భవానీ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సాధికార సభ్యులు పట్నాల పార్వతీశం, సీనియర్ నాయకులు పాలిశెట్టి మల్లిబాబు, పార్లమెంట్ పార్టీ

లీగల్ సెల్ ప్రచార కార్యదర్శి పేరూరి నాగేశ్వరరావు, టీఎన్‌టీయుసీ కార్యదర్శి బాసిన వెంకటేష్, వాణిజ్య విభాగం కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, నగర తెలుగుయువత అధ్యక్షులు వాళ్ళ కిరణ్, డివిజన్ ఇంచార్జి లు, మూకళ్ల సింహాద్రి నాయుడు, సురకాని, వెంకటరావు, సీపాన రమేష్, సీపాన రమా, నడగాన విజయ, కరగాన రామ్మోహన్ యాదవ్ (రాము), తాళ్లూరి నవీన్, బుర్రా ప్రసాద్, కొంద్రు పాపారావు, నియోజకవర్గం నగర ముస్లిం నాయకులు షఫీ, రోషన్ బాషా, నగర యువత ఉపాధ్యక్షులు మూగి ధనరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ జలగడుగుల జగన్, కార్యదర్శి మణి నాయకులు, గోపి, లొట్టి సూరిబాబు, మామిడి సూర్య ప్రసాద్, కటారి కమల, చాంద్, మధు, యువత తదితరులు తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దుల్లో నిఘా పెంచాం : జిల్లా ఎస్పీ రాధిక

విశాలాంధ్ర-మెళియాపుట్టి: ఆంధ్ర ఒరిస్సా రాష్ట్ర సరిహద్దులలో నిఘా పెంచడం జరిగిందని జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ జీఆర్ రాధిక అన్నారు. సామాజిక తనిఖీల్లో భాగంగా స్థానిక పోలీసు స్టేషన్ ను ఆమె శనివారం ఆకాస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మండలంలోని శాంతిభద్రతలు, రహదారి ప్రమాదాల తదితర అంశాల పై స్థానిక ఎస్ఐ రాజేష్ ను అడిగి తెలుసుకుంటూనే దీనికి సంబంధించి వారికి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించిన అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతంలో మెలియాపుట్టి మండలం ఉండడంతో మరింత నిఘా పెంచామని ఎప్పటికప్పుడు చెక్ పోస్టులు వద్ద సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. నాటుసారాను రూపుమాపేందుకు మారుమూల గిరిజన గ్రామాలను సందర్శించి కొండల్లో గల ఊటసారాలను ధ్వంసం చేస్తూన్నామన్నారు. అలాగే మండలంలో శాంతి భద్రతలను అదుపులోనున్నాయన్నారు. ఈ సందర్శనలో ఆమెతో పాటు పాతపట్నం సీఐ వినోదుబాబు, ఎస్ఐ రాజేష్‌లు ఉన్నారు.

వైసీపీ వైఖరితో బాబు ఆరోగ్యం ఆందోళనకరం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్‌లో నిధులు దుర్వినియోగం చేశారంటూ వైసీపీ ప్రభుత్వ అభియోగంతో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేయని నేరానికి అక్రమ అరెస్టుకు గురయ్యారని శ్రీకాకుళం పార్లమెంటరీ సెల్ అధ్యక్షులు డా. పి. సుధాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు పీఎంజెబాబు, సాయికృష్ణ తదితరులు నిర్వహించిన సమావేశంలో డా.సుధాకర్ మాట్లాడారు. ఇటీవలే చంద్రబాబు నాయుడు ఆరోగ్యానికి సంబంధించి హెల్త్‌బులిటెన్‌లను జైళ్ల శాఖ డీజీపీ విడుదల చేయడం ఆశ్చర్యానికి గురి చేసిందని, ఆరోగ్య పరిస్థితిపై డీజీపీకి ఏమి అవగాహన ఉంటుందని సుధాకర్ ప్రశ్నించారు. సుదీర్ఘ కాలం పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా, టీడీపీ జాతీయ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న చంద్రబాబు నాయుడు ఆరోగ్యం పట్ల వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. అక్రమ కేసులతో పాటు నిరాధారమైన అభియోగాలతో చంద్రబాబును మానసికంగా ఈ ప్రభుత్వం మనోవేధనకు గురిచేస్తుందని, చంద్రబాబు అనారోగ్యానికి గురవుతున్నారని సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధవహించాలని హితవుపలికారు.

పంటచేలుకు నీరు లేక ఇబ్బందులు - హై లెవెల్ ఛానల్‌కు అడ్డుకట్టలు

విశాలాంధ్ర-ఆమదాలవలస : వరి పంటకు సాగునీరు అందక రైతుల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే హై లెవెల్ ఛానల్ పై రైతులు వచ్చే కొద్దిపాటి నీరు కి అడ్డ కట్టలు వేసి నిలువరించటం ఎంతవరకు సమంజసం అని రైతులు పోతున్నారు. పట్టించుకోవలసిన అధికారులు కనీస చర్యలు లేకపోవడం వారి ఆగడాలకు హద్దులు లేకుండా పోతున్నాయని దిగువ రైతులు వాపోతున్నారు. ఆమదాల వలస మండలం కొర్లకోట మరియు పరిసర గ్రామాలకు చెందిన కొత్త గడ్డ ఆయకట్టు సుమారు 2000 ఎకరాలు వరి పంట పొట్టదశలో నీరందక వర్షాలు లేక ఎండిపోతున్నాయి. శనివారం గడ్డను క్షేత్రస్థాయిలో సర్పంచ్ ప్రతినిధి సనపల అప్పలనాయుడు మరియు ఆయాకట్ట రైతులు కలిసి వెళ్లి పరిశీలించడం జరిగింది. కొత్తగడ్డ హై లెవెల్ ఛానల్ ద్వారా సాగునీరు అందక రైతుల అనేక ఇబ్బందులు పడుతు న్న ఆటు అధికారులు ఇటు పాలకులు పట్టించుకోకపోవడంతో రైతుల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయకట్టు రైతులు పలుమార్లు విన్నవించినప్పటికీ దాటివేత ద్వారని అవలంబించడం రైతుల పట్ల పాల కులకు ఉన్న చిత్తశుద్ధి స్పష్టమవుతుంది. అనేకచోట్లల పూనులు తీయడం జరిగింది. ప్రధానంగా బొబ్బిలిపేట,గొల్లపేట,నెల్లిపర్తి పైన పూర్తిగా గడ్డ 4 సం. నుండి పనిజరగక గాలివాన మొక్కలు, తుటిక బద్దు లతో మూసికిపోయినందున కనుచూపు మేరలో పంటకు నీరు అందే పరిస్థితి కనవడంలేదు. దీనికితోడు అడుగడుగున పూనులువేసి నీటి ఇంజన్లద్వారా నీటిని తొడడం జరుగు తుంది. దీనిద్వారా క్రింది ఆయకట్టు వరకు నీరు అందడం కష్టం. అందువలన ఆదివారం వంశధార కాలువ ద్వారా

వెంకయ్య పేట ఇప్పకర్ర చెరువుకు వచ్చే బట్టిని బాగుచేయు టకు రైతులు ఉదయం 8 గం. మన గ్రామ ముఖద్వారం వద్ద గల ఆంజనేయ ఆలయం వద్దకు చేరుకుంటారని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భాస్కరరావు, గొండు రవి, అన్నజీ, సువ్వారి అప్పన్న మరియు రైతులు పాల్గొన్నారు.